TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguJyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు జ్యోతి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?

97009 59506


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 9 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 3 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

# రాష్ట్రం 'పంట' పండాలి

రైతులు కొన్నింటికే పరిమితం కావద్దు.. అన్ని రకాల పంటలు సాగుచేయాలి

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు




- యాసంగి ధాన్యం సేకరణలో రాష్ట్ర వాటా 60% కావడం గర్వకారణం
- త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు
- ఉద్యోగాల భర్తీకి ఈ నెలలోనే టీజీపీఎస్సీ నోటిఫికేషన్
- సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి
- త్వరలో ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న సీఎం

హైదరాబాద్

'తెలంగాణ భూమి నైసర్గిక స్వరూపం అన్ని రకాల పంటలు పండించడానికి అనుకూల క్షేత్రం. రైతులు కొన్ని పంటలకే పరిమితం కాకుండా అన్ని రకాల పంటలు, కూరగాయలు, పండ్లు పండించి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలి..'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోనే కాదు.. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన స్వప్నమని చెప్పారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. '2025--26లో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. రెండున్నరేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.82,840 కోట్లు ఖర్చు చేశాం. యాసంగిలో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.11,903 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దేశంలో యాసంగిలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60% కావడం గర్వకారణం. యాసంగిలో 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగుతో రైతులు చరిత్ర సృష్టించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..'అని సీఎం చెప్పారు. 'రాష్ట్రంలో ప్రజలు రాచరిక ఆలోచనలు, నియంతృత్వ పోకడలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఉప

- మిగతా3లో



## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



## బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు

## మహిళా శక్తి సూపర్ బజార్లు

- స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది
- వారితో సూపర్ బజార్లను ఏర్పాటు చేయించనుంది
- మహిళా సంఘాలకు వీటి బాధ్యతలను అప్పగించనుంది

హైదరాబాద్

డ్వాక్రా మహిళలకు చేయూత అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపడుతోంది. అందులో భాగంగా మరో ముందడుగు వేసింది. ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రో ల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా.. వారిని ప్రోత్సహిం చేందుకు మరో ప్రణాళిక రచించింది. అదేంటంటే..

- మిగతా3లో






## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

- 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల
- నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం
- వివిధ శాఖల్లో 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- ఈనెల 6 నుంచి జులై 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో టీజీపీఎస్సీ 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు జారీ చేసింది. రోడ్ల భవనాల శాఖలో సివిల్ విభాగంలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు ఈనెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు

- మిగతా3లో

## 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?




- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం

# ఇంకా ఎన్నో?

## సవరించిన భూముల విలువల నమోదులో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం

## రాష్ట్రవ్యాప్తంగా 2,152 గ్రామాల్లో తప్పులు చేసిన తహసీల్దార్లు

- గుర్తించిన ఎన్ఐసీ... తప్పులను సవరిస్తున్న సిబ్బంది
- తప్పులన్నీ సవరించాక విలువల అప్‌లోడ్
- మరి గుర్తించనివి ఎన్నో... రిజిస్ట్రేషన్‌కు వెళ్తేనే బయటపడే అవకాశం
- ఈనెల 10లోపు సవరించిన విలువలు అమల్లోకి...



హైదరాబాద్

భూముల విలువలను సవరించే ప్రక్రియలో పెద్దఎత్తున తప్పులు దొర్లాయని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) గుర్తించింది. రెవెన్యూ సిబ్బంది అవగాహన లోపం, తహసీల్దార్ల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని 2,152 గ్రామాల్లో వ్యవసాయ భూముల విలువల నమోదులో తప్పులు జరిగినట్టు వెల్లడైంది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆ తప్పులను సవరించే పనిలో పడింది. జిల్లా రిజిస్ట్రార్ల సహకారంతో ఈ తప్పులను సరిచేస్తున్నారు. గ్రామాలు, సర్వే నంబర్ల వారీగా తప్పులను సవరించి జాగ్రత్తగా విలువలన్నింటినీ నమోదు చేస్తున్నారని, మంగళవారం రాత్రికల్లా వ్యవసాయ భూముల విలువలను అప్‌లోడ్ చేసే ప్రక్రియ పూర్తవుతుందని సమాచారం. ఎన్ఐసీ గుర్తించిన గ్రామాల మాటెలా ఉన్నా గుర్తించని తప్పుల పరిస్థితి ఏంటనే చర్చ ఇప్పుడు ప్రభుత్వ వర్గాల్లో గుబులు పుట్టిస్తోంది. ఒకవేళ ఇంకా తప్పులు దొర్లి ఉంటే భవిష్యత్తులో

- మిగతా3లో

## తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని





**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.**

**జాతీయ పథకాన్ని ఎగురవేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు వేసి నివాళులర్పించారు.**

**తెలుగు జ్యోతి జూన్ 2 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జాతీయపతాన్ని ఎగరవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర బి ఆర్ యస్ నాయకులు ,ఎం ఏ అకీమ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర హరి రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ (సి డి సి)చైర్మన్ విజయేందర్ రెడ్డి, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కే చక్రపాణి, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, కొండాపూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు, కంది మండల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు మరియు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని





**చర్ల గోపులారంలో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు.**

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2, సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్.** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లోని చర్ల గోపులారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా గ్రామ సర్పంచ్ జి, మహేశ్వరి సతీష్ ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ , అంగన్వాడి టీచర్ అనసూయ,గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పుణ్యమా రాములు యాదవ్, గ్రామపంచాయతీ సభ్యులు, ఏ రవి, జి నవీన్, డి సుజాత విద్యానందం, ఎం వీరమని కిష్టయ్య, జి హేమలత,, జి రామన్న మాజీ ఉపసర్పంచ్, పంచాయతీ సిబ్బంది ,ఏ కిష్టయ్య, ఎం భాస్కర్, పి రవి, డి స్వరూప ఆశా వర్కర్, ఈ ప్రభాకర్, జి సతీష్, డి విద్యానందం, ఏం కిష్టయ్య, జి రాములు యాదవ్ ,యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర అవతరణ: వీరారెడ్డి నరేందర్ రెడ్డి

**సుచిత్ర సర్కిల్‌లో జాతీయ, బీఆర్ఎస్ జెండాల ఘన ఆవిష్కరణ**

**అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం**





**తెలుగు జ్యోతి న్యూస్ సుచిత్ర :జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుచిత్ర సర్కిల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి రాష్ట్ర ఆవిర్భావ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో త్యాగాలు, దీక్షలు, పోరాటాలు, అమరవీరుల బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కేవలం రాష్ట్ర సాధన కోసమే కాకుండా "నీళ్లు -- నిధులు -- నియా మకాలు" సాధిం చేందుకు సాగిన మహోన్నత ప్రజా ఉద్య మమని ఆయన తెలి పారు. కోట్లాది మంది ప్రజల ఆకాం క్షలకు ప్రతిరూపంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేసి తెలంగాణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిషన్ రావు, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య, గోవర్ధన్ రెడ్డి, కుమార్, రామచంద్ర రెడ్డి, మధుకృష్ణ, కుంట వేణు, చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి, శంకర్, రమణ రావు, మహిళా నాయకురాలు పద్మ, ఇందిర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని విశ్వసించే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు**

**తెలంగాణ అభివృద్ధికి క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేయాలని సిబ్బందికి పిలుపు**

**తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల, జూన్ 2** 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం జరిగిన ఉద్యమాలు, ప్రజల త్యాగాలు, అమరవీరుల బలిదానాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, అదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని సిబ్బందిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కాపాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో



ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగియగా, అనంతరం పరస్పరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ.

**టీజీఐ ఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు**




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 13వ తెలంగాణ రాష్ట్ర అవతల దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జాయిన్, పరితోష్ పంకజ్ జిల్లా ఎస్పీ, అంజయ్య యాదవ్ గ్రంథాలయ చైర్మన్, జిల్లా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చడం దురదృష్టకరం: మట్టే ప్రసన్నకుమార్

**బాలానగర్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణపై కాంగ్రెస్ నేత విమర్శలు**

**అమరవీరుల త్యాగాలను రాజకీయాలకు వాడుకోవద్దని హితవు**





**తెలుగు జ్యోతి న్యూస్ బాలానగర్ జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా బాలానగర్‌లో బీఆ ర్ఎస్ నాయ కులు నిర్వహించిన కార్య క్రమంపై కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన గౌరవప్రదమైన సంద ర్భంగా ఉండగా, దానిని పార్టీ కార్య క్రమం గా మార్చడం సరికా దని విమర్శిం చారు. మంగ ళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్క రాజకీయ పార్టీ సొత్తు కాదని, వందలాది మంది అమరవీరుల త్యాగాలు, ప్రజల పోరాటాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. బాలానగర్‌లో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించడం రాష్ట్ర పండుగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. తెలంగాణ అందరిదని, దానిని ఒక రాజకీయ పార్టీకి పరిమితం చేసే ప్రయత్నాలు ప్రజలు అంగీకరించరని అన్నారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారి జాతీయ పార్టీగా చెప్పుకుంటున్న నాయకులు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా పార్టీ ప్రచారానికే ప్రాధాన్యం ఇవ్వడం విచారకరమని వ్యాఖ్యానించారు. జూన్ 2 వంటి సందర్భాల్లో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, తెలంగాణ అభివృద్ధి కోసం సంకల్పం చేయడం ముఖ్యమని, రాజకీయ లబ్ధి కోసం ప్రజల భావోద్వేగాలను ఉపయోగించకూడదని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వంటి ప్రజా, ప్రభుత్వ కార్యక్రమాల్లో త్రివర్ణ పతాకానికే ప్రాధాన్యం ఉండాలని, పార్టీ జెండాలు పార్టీ కార్యాలయాలకే పరిమితం కావాలని మట్టే ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ దినోత్సవంగా మార్చే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.

## వెంకమ్మగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్ర చారిత్రాత్మకం: కొలన్ హన్మంత్ రెడ్డి





**బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలు**

**అమరవీరులకు నివాళులు.. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుంది**

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజల చిరకాల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని హన్మంత్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# తెలంగాణ అభివృద్ధికి శాంతిభద్రతలే పునాది: గడ్డం మల్లేష్

**జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**ఉత్తమ సేవలందించిన 9 మంది సిబ్బందికి నగదు పురస్కారాలు.. సిబ్బందికి పాస్‌పోర్టుల పంపిణీ**





**తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల, జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతంతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర ఆవిర్భావ పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించాలంటే శాంతిభద్రతలు అత్యుత్తమ స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందుకోసం హోంగార్డ్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది పోలీసు సిబ్బందిని నగదు పురస్కారాలతో సత్కరించారు. అలాగే సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి భారతీయ పాస్‌పోర్టులు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి సిబ్బందికి పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయించి, వాటిని అందించేలా చర్యలు తీసుకోవడం పోలీసు శాఖ సంక్షేమానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. జీడిమెట్ల పోలీసులు ఒక జట్టుగా పనిచేస్తూ సమాజ సేవలో ముందుంటున్నారని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# టి, హరీష్ రావు మాజీ మంత్రివర్యుల జన్మదిన వేడుకలు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడును

**ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ**

**ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ.**






**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణ మందు ప్రభుత్వ ఆసుపత్రిలో తేదీ .0 3 06. 26నా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉదయం 10:30 కు పండ్ల పంపిణీ చేయబడును, తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం 6.00గ్రావీ కు గంటలకు సంగారెడ్డి మండలం, పసల్వాది గ్రామం పట్నం మాణిక్యం గారి నివాసములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మరియు మాణిక్యం కుటుంబ సభ్యుల తో, పిఎంకె సభ్యులు, నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పట్నం మాణిక్యం ఫౌండేషన్ కో చైర్మన్ పట్నం రవితేజ మరియు పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు ఒక ప్రకటన తెలియజేశారు.

## కవితక్క సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన రెడ్డెబోయిన లవీర్ యాదవ్

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న రెడ్డెబోయిన లవీర్ యాదవ్**





**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : జూన్ 2** టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క సమక్షంలో యువ నాయకుడు రెడ్డెబోయిన లవీర్ యాదవ్ పార్టీ కండువా కప్పుకుని టీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీలో చేరిన అనంతరం రెడ్డెబోయిన లవీర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవితక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన రాజకీయ ప్రస్థానానికి అండగా నిలిచిన సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, శీలం వీరేందర్, సీనియర్ నాయకురాలు సాత్వికా రెడ్డి, నాయకుడు మనోజ్ పదాలలకు ధన్యవాదాలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని వెల్లడించారు. చేరికతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య గ్రామ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇస్మాల్ ఖాన్ పేట పిఎసిఎస్ ఆఫీస్ లో పట్నం మాణిక్యం జండా ఆవిష్కరణ.





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట, పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ఎగరవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసుకొని ఉద్యమ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కార్ల త్యాగాలను గుర్తు చేసినారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో తెలంగాణ సాధన కోసం అనేక నిరసనలు ధర్నాలు, రాస్తారోకోలు, చివరకు ఆమరణ నిరాహార దీక్ష కూడా నేను సంగారెడ్డి పట్టణంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు. జేఏసీ నాయకులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, రైతులు, మహిళలు కవులు కళాకారులు మేధావులు అన్ని వర్గాల వారు తెలంగాణ సాధనలో భాగస్వాములై మాకు మద్దతు తెలియజేసినారు అని పట్నం మాణిక్యం మాట్లాడుతూ చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలను సిద్ధం చేయాల్సిన బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తలమైన మన పైన ఉందన్నారు. ఈరోజు పిఎసిఎస్ ఇస్మాల్ ఖాన్ పేట కార్యాలయంలో పట్నం మాణిక్యంతో పాటు పిఎసిఎస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## సకాలంలో సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సమావేశాలు సామ్రాట్ గోవర్ధన్.

**జిల్లా కలెక్టర్ ను కోరిన జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ సామ్రాట్ గోవర్ధన్.**




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సమావేశాలు సకాలంలో నిర్వహించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరిన సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ సామ్రాట్ గోవర్ధన్ జిల్లా కలెక్టర్ కోరినారు. అయితే సుమారు రెండు సంవత్సరాలుగా నేను సంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ మెంబర్ గా కొనసాగుతున్నాను. కానీ ఇప్పటివరకు విజిలెన్స్ కమిటీ మీటింగ్ జరగకపోవడం పట్ల ఆవేదనతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి విషయం వివరించడం జరిగింది అని సామ్రాట్ గోవర్ధన్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ డిసి ఎస్ ఓ ను కచ్చితంగా సమావేశం జరపాలని కమిటీ సభ్యులు అందరి అభిప్రాయాలు సేకరించాలని తదుపరి వారి సేవలను ఉపయోగించుకోవాలని డి సి ఎస్ ఓ కు సూచన చేయడం జరిగింది. డి సి ఎస్ ఓ వెంటనే సివిల్ సప్లై కమిటీ మీటింగ్ నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని గోవర్ధన్ తెలియజేశారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతగా జిల్లా కలెక్టర్ కు మరియు డిసిఎస్ఓ కు ధన్యవాదాలు తెలిపారు. సామాజిక ఉద్యమ అభినందనలతో సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ జిల్లా డైరెక్టర్ గా పనిచేస్తానన్నారు.

## తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసినారు.




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 2 సంగారెడ్డి ప్రతినిధి.** కొండాపూర్ తెర్పోల్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పంచాయతీ సభ్యులతో కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జాతీయ పథకాన్ని ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడిన త్యాగాలను స్మరించుకున్నారు. పార్టీలు వేరైనా సిద్ధాంతాలు వేరైనా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పల్లెలో జాతీయ పథకాన్ని జెండాను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన "సనపల"



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జి సనపల మోహన్ సురేష్ మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, సోషల్ మీడియా కార్యకలాపాలు, జిల్లాలో పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ అధినేతను కలుసుకోవడం ఆనందంగా ఉందని సనపల మోహన్ సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస వైసీపీ ఇంచార్జ్ చింతాడ రవికుమార్, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేశ్ కుమార్ ఉన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరణ -- అమరుల త్యాగాలకు నివాళి, విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం



**తెలుగుజ్యోతి బ్యూరో జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బడం గ్పేట్ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించారు. అనం తరం తెలం గాణ రాష్ట్ర అభి వృద్ధి, సాంస్కృతిక వైభవం, విద్యా ప్రగతిపై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.జి.వి. రాణి, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# తెలంగాణ తల్లి సాక్షిగా త్రివర్ణ పతాకం రెపరెపలు




గూడూరు, మక్తగుడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండలంలోని గూడూరు, మక్తగుడ గ్రామాల్లో మంగళవారం రోజు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్తా జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, మక్తగుడ గ్రామంలో గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు పతాకావిష్కరణ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ తరుణ్ జోషి ఆకస్మిక తనిఖీ

పెండింగ్ కేసులపై సమీక్ష..
కమ్యూనిటీ పోలీసింగ్ బలోపేతానికి ఆదేశాలు




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 2** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల దర్యాప్తు, పెండింగ్ కేసుల పురోగతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, నేర నిరోధక చర్యలు, శాఖాపరమైన కార్యక్రమాల అమలుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు చేరువైన పోలీసింగ్ అందించాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పనిచేస్తున్న వీపీఓలు అప్రమత్తంగా వ్యవహరించి అనుమానాస్పద కదలికలు, సంఘటనలపై వెంటనే సమాచారాన్ని అందించాలని సూచించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలతో సమన్వయం పెంచి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్లు, అలవాటు నేరస్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళల భద్రత, బాలల సంరక్షణ, వృద్ధుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల గుర్తింపు, దర్యాప్తులో ఆధునిక సాంకేతికత, డిజిటల్ సాధనాల వినియోగాన్ని పెంచాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష రాఘవేంద్ర, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ లక్ష్మీనారాయణ, కొత్తూరు సీఐ నర్సయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ గ్రామపంచాయతీల్లో జాతీయ జెండా ఆవిష్కరణ
గ్రామ సర్పంచ్ గడ్డం మంజుల యాదగిరి, గ్రామ సర్పంచ్ కోడిచేర్ల రాజేశ్వరి శ్రీనివాస్,




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ గ్రామాల్లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గడ్డం మంజుల యాదగిరి, నర్సప్పగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర ఆవిర్భావం బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రణధీర్ గౌడ్

బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రణధీర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల ఉద్యమం, సకల జనుల పోరాటం మరియు అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. తెలంగాణ ఆవిర్భావం ప్రతి తెలంగాణ బిడ్డ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, స్వాభిమానం మరియు ప్రజల ఆకాంక్షల సాధన దిశగా తెలంగాణ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాణిక్యం, మంగలి రమేష్, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజు చారి, యువ మోర్చా అధ్యక్షుడు మైలారం శ్రీశైలం, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్, అరవింద్ మీర్జా, ప్రశాంత్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెంజర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 25 ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు... మధుర జ్ఞాపకాల సందడి




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన 2001--2002 పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం వెర్డే రిట్రీట్ రిసార్ట్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వయస్సును మరిచి చిన్ననాటి రోజుల్ని నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, స్నేహ బంధాలు, గురువుల బోధనలు గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమం మొత్తం ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, పరస్పర అనుభవాల పంచికతో సందడిగా సాగింది. ఈ సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులు తమ బోధనా కాలంలోని అనుభవాలను విద్యార్థులతో పంచుకుని అభినందించారు. కార్యక్రమంలో రామన్ గౌడ్ సార్, కృష్ణారెడ్డి సార్, వెంకట్ రెడ్డి సార్, యాదయ్య సార్, రామయ్య సార్, రాధిక టీచర్, వీణావతి టీచర్, రాఖీ టీచర్ పాల్గొని పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాత స్నేహితులతో కలిసి గడిపిన ఈ అపురూప క్షణాలు జీవితాంతం గుర్తుండిపోతాయని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సమ్మేళనం ముగిసే వరకు నవ్వులు, జ్ఞాపకాలు, ఆత్మీయ పలకరింపులతో రిసార్ట్ ప్రాంగణం సందడిగా మారింది.

# చేగూరులో దేశభక్తి వెల్లువ... ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ శ్రీశైలం,



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు త్రివర్ణ పతాకాలతో కళకళలాడగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మంకాల శ్రీశైలం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు మాన్క స్వాతి సురేష్, ఎస్ విఘ్నేశ్వరి శ్రీనివాస్ గౌడ్, కావాలి అర్చన భీమయ్య, పబ్బే శేఖర్, పబ్బే పూజిత ప్రవీణ్, ఎండి కాలేద్, గునుగుర్తి రాజశేఖర్, ఎంఈఓ రాజారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సియెట్ మర్రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదువికారాబాద్‌లో 4వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరసన ధర్నా



**వికారాబాద్, జిల్లా బ్యూరో తెలుగు జ్యోతి న్యూస్:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నాలుగో రోజు నిరసన ధర్నా నిర్వహించారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందించాలని, కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే యూనిఫాం కుట్టుకూలీ రూ.1200 చెల్లించాలని, రిపేర్‌లో ఉన్న ఆటోలు, ట్రాక్టర్లు, మైకులు వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.20 లక్షలు, నెలకు రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. మహిపాల్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా రూ.20 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. వికారాబాద్ మున్సిపాలిటీలో ప్రస్తుతం 34 వార్డులు, 10 జోన్లు ఉండగా 264 మంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారని, వారి సంఖ్యను కనీసం 400 మందికి పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బుచ్చయ్య, జ్యోతి, జాఫర్, రవి, ఇలియాస్, మంగమ్మ, లచ్చమ్మ, నర్సింలు, శివకుమార్, ఆశ, రాఘవేంద్ర, సామిల్, కమల, జంగమ్మ, బాబు, లక్ష్మీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ కలాన్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి తెలుగు జ్యోతి న్యూస్** మోమిన్‌కలాన్, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మోమిన్‌కలాన్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ న. మాధవి బాలరాజ్ ఉప సర్పంచ్ రాజేష్ వార్డ్ నెంబర్ ఎం సాయి రెడ్డి సి రవీందర్ జి హనుమంత్ రెడ్డి పి నరేందర్ రెడ్డిముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సాధించిన పురోగతిని వివరించారు. ఈ వేడుకల్లో గ్రామ నాయకులు రాజేష్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.జరుపుకున్నారు.

## వెల్మజాల గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




జండా ఆవిష్కరణతో అమరవీరులకు నివాళి -- ప్రొఫెసర్ జయశంకర్‌కు స్మరణ, అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు జూన్ 2, 2026: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్మజాల గ్రామంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ మాట్లాడుతూ, ఎన్నోమంది విద్యార్థుల అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమక్షంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ ప్రాణత్యాగం చేసిన వారికి జోహార్లు తెలిపారు. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడాలి మాధవి, వార్డ్ మెంబర్లు ఉపేంద్ర, జ్యోతి, మంజుల, పంజాల రజిని, శ్వేత, వినోద, రేణుక, శోభ, పావని, లక్ష్మి, మరియమ్మ, రజిత, లత, కోమలత, మనోహర, బుజ్జమ్మ, యాదమ్మ, సైదమ్మ, చంద్రయ్య, సోమయ్య, బాలరాజు, యాదిరెడ్డి, కృష్ణ, లింగయ్య, యాదగిరి, యాదయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరణ -- అమరుల త్యాగాలకు నివాళి, విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం



**తెలుగుజ్యోతి బ్యూరో జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బడంగ్‌పేట్ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సాంస్కృతిక వైభవం, విద్యా ప్రగతిపై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.జి.వి. రాణి, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వెల్మజాల



గ్రామంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగులహెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు, సింగారం. రమేష్ మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల అమరుల త్యాగాల ఫలితమే ఈరోజు తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న ము. కాబట్టి ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుం బాలను ప్రభుత్వం ఆదుకో వాలని కోరారు. ఈరోజు ఉపాధి హామీ కూలీల సమక్షంలో అమరవీరులకు నివాళులర్పించి ప్రాణ త్యాగం చేసిన వారికి జోహార్లు ముక్తకంఠంతో అర్పించడం జరిగింది. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధిశలో తీసుకోవలసిన బాధ్యత అందరి పైన ఉన్నది. ప్రతి ఒక్కరం కలిసికట్టుగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధనలో పాలివారము కావాలని కోరుతున్నాను ,అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడాలి. మాధవి వార్డ్ మెంబర్స ఉపేంద్ర ,జ్యోతి ,మంజుల,పంజాల రజిని ,శ్వేత, వినోద, రేణుక, శోభ, పావని, లక్ష్మి, మరియమ్మ, రజిత ,లత ,కోమలత, మనోహర,బుజ్జమ్మ ,యాదమ్మ సైదమ్మచంద్రయ్య ,సోమయ్య ,బాలరా,జు, యాదిరెడ్డి, కృష్ణ ,లింగయ్య ,యాదగిరి ,యాదయ్య ,బిక్షపతి ,మొదలగువారు పాల్గొన్నారు

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


## దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్

**హైదరాబాద్ :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి. మరి అద్భుతమైన సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ లను తొలగిస్తారా? లేకుంటే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును కూలుస్తారా? తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కేసీఆర్ ఆనవాళ్ళు ఉంటాయి. కాయకష్టం చేసి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని, కనీసం గోనె సంచులు కూడా అందించలేని స్థితిలో అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పండబెట్టి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## హత్య కేసు... నలుగురు నిందితులు అరెస్ట్

**సికింద్రాబాద్ :** మల్కాజిగిరి కమిషనరేట్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. ప్రధాన నిందితుడు పంగ సాయి అఖిల్ తో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మృతుడు శ్రవణ్ కుమార్ తన తండ్రితో కలసి వేడుకలకు డెకరేషన్ పనులు నిర్వహించేవారు. వీరి ఇంటి ముందే ఉండే నిఖిల్ బీటెక్ రెండవ సంవత్సరంలోనే చెడు సహవాసం, దుర్వ్యసనాలకు అలవాటు పడి తన చదువుకు స్వస్తి పలికాడు. జులయిగా తిరుగుతూ గంజాయికి సైతం అలవాటు పడ్డాడు. శ్రవణ్ సోదరిని పలు మార్లు వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకొని శ్రవణ్ నిఖిల్ ను పలుమార్లు మందలించడం జరిగింది. ఆదివారం శ్రవణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో శ్రవణ్ సోదరిని మరొక్కసారి వేధించడం, దూషించడం చేయడంతో శ్రవణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిఖిల్ తో గొడవ పడ్డారు. అక్కడి నుండి నిఖిల్ వెళ్లిపోవడం జరిగిందన్నారు. 11.45గం. ల సమయంలో అక్కడికి వచ్చిన శ్రవణ్ విషయం తెలియడంతో నిఖిల్ ను మందలించడం అతడు ఉన్న చోటుకు వెళ్లాడు. అప్పటికే చేతిలో కత్తి పట్టుకొని తన స్నేహితులతో కలిసి వేచిఉన్న నిఖిల్ శ్రవణ్ పై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. 8కత్తి పోట్లతో తీవ్ర రక్తస్రావమైన శ్రవణ్ కుమార్ స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు హుటాహుటిన గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. శ్రవణ్ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్ స్పెక్టర్ వెంకటేష్ నోముల ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి 24 గంటల్లోనే కేసును ఛేదించినట్లు వెల్లడించారు. కాలనీలు, బస్తీలతో తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలిపారు. గ్రూపులుగా ఏర్పడి గంజాయి, మత్తు పానియాలకు అలవాటు తమ బంగారు భవిష్యత్ ను యువత నాశనం చెదుకుంటుందని అన్నారు. ఇటువంటి ఘటనలు, సందర్భాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని సూచించారు.

## డాలస్‌లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

**జాతిపితకు ఘన నివాళులు**

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు... జయరాంకు స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త రామ్ గుళ్ళపల్లి, పలువురు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ.. "పుష్కర కాలం పూర్తి చేసుకుంటున్న ఇక్కడి గాంధీజీ స్మారకస్థలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించిన ఒక స్ఫూర్తి దాయకమైన యాత్రాస్థలంగా పేర్కొన్నారు. ప్రవాస భారతీయుల ఐక్యతకు ఈ మహాత్మా గాంధీ మెమోరియల్ ఒక నిలువెత్తు నిదర్శనమని, ఈ మహత్కార్యాన్ని సాకారం చెయ్యడంలో విశేష కృషి సల్పిన గాంధీ మెమోరియల్ ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర, వారి కార్యవర్గ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే అమరవీరుల స్థూపాన్ని నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు

**ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు**

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన దుండిగల్ అమరవీరుల స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి అత్యంత పవిత్రమైన రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, ఉద్యమకారులతో కలిసి స్వయంగా స్థూపాన్ని నీటితో శుభ్రం చేసి అమరవీరులకు పుష్పాంజలి ఘటించినట్లు తెలిపారు.×తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన రోజునే అమరవీరుల స్మారక స్థూపం నిర్లక్ష్యానికి గురికావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని పట్టించుకోకపోతే మరెప్పుడు పట్టించుకుంటారు? తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఇదేనా ప్రభుత్వం ఇచ్చే గౌరవం? అని శంభీపూర్ రాజు ప్రశ్నించారు.×అమరవీరుల స్థూపాల సంరక్షణను విస్మరించడం అంటే కేవలం ఒక నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం కాదు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను, ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారుతెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.×తెలంగాణను సాధించిన అమరవీరుల త్యాగాలను మరచిపోయే ప్రభుత్వాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హెచ్చరించారు.

## ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

**మండిపడ్డ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్**

**హైద్రాబాద్ :** రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్న నెపంతో, దాన్ని నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ మండిపడ్డారు.పార్టీ రాష్ట్ర కార్యాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ ఉద్యోగుల హెల్త్ కార్డ్‌లకు వ్యతిరేకం కాదని, కానీ దానికి ఒక సరైన ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు. కనీసం జీఓ ఆర్డర్ లేకుండా, హెల్త్ కేర్ ట్రస్ట్ గానీ, ఒక సీఈఓను గానీ నియమించకుండా ఈ ప్రక్రియను నడపడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులతో చర్చలు జరిపి, ఎంపానెల్డ్ ఆసుపత్రుల జాబితాను, రోగాల వారీగా ప్యాకేజీల వివరాలను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ప్రీమియం తీసుకోకుండా 'ఆయుష్మాన్ భారత్' ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల జేబులు గుల్ల చేస్తోందని విమర్శించారు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇద్దరి దగ్గరా కట్ చేస్తూ, ఏడాదికి రూ. 40,000 వరకు లాక్కోవడం వల్ల ఇది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంటే కాస్ట్లీగా మారిందన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌పై ఎంపీ డీకే అరుణమ్మ స్పందన





**"ప్రజలు ఇబ్బంది పడితే ఊరుకోను.. సీఎం దృష్టికి తీసుకెళ్తా"**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 2** కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై కొనసాగుతున్న ప్రజా వ్యతిరేకతకు మద్దతుగా ఎంపీ డీకే అరుణమ్మ స్పందించారు. డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే పర్యావరణ, ఆరోగ్య సమస్యలను జేఏసీ నాయకులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా, ప్రజలకు అన్యాయం జరగనివ్వబోనని హామీ ఇచ్చారు.మంగళవారం పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎంపీ డీకే అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో తలెత్తే సమస్యలను, ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను వివరించారు.జేఏసీ ప్రతినిధుల విన్నపాన్ని శ్రద్ధగా ఆలకించిన ఎంపీ, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అంటే ఊరుకునే ప్రసక్తే లేదు. సిద్ధాపూర్ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాను" అని స్పష్టం చేశారు.డంపింగ్ యార్డ్ రద్దు లేదా ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని, సమస్య తీవ్రతను వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని ఆమె హామీ ఇచ్చారు.ప్రజా సమస్యపై వెంటనే స్పందించి అండగా నిలిచిన ఎంపీ డీకే అరుణమ్మకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జేఏసీ ముఖ్య ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలులి

**జాతీయ జెండా ఆవిష్కరణతో దేశభక్తి వాతావరణం**

**అధికారుల సమిష్టి కృషికి పిలుపు**






**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి,జూన్ 2,** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా, దేశభక్తి పూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జోన్‌లోని అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది మరియు సర్కిల్-49 అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తి, సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాలకు నివాళులు అర్పించారు. నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, పారదర్శక పాలన, పౌర కేంద్రీకృత సేవల అందజేత, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# మాదాపూర్‌లో బెల్ట్ షాప్‌లపై ఉక్కుపాదం అర్ధరాత్రి దాడిలో





**మహిళల ఫిర్యాదుకు తక్షణ స్పందన**

**నకిలీ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**తెలుగుజ్యోతి మాదాపూర్, జూన్ 2,** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాప్‌లపై కఠిన చర్యలు చేపట్టారు. స్థానిక మహిళల ఫిర్యాదు మేరకు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్వయంగా అర్ధరాత్రి వెళ్లి బెల్ట్ షాప్ నిర్వాహకులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కాలనీలో అక్రమంగా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తూ నకిలీ మద్యం అమ్మకాలు జరిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు విన్నవించగా వెంటనే స్పందించి ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, బెల్ట్ షాప్‌ల ద్వారా ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్న వారిని ఎంతటి వారు అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుం టామని తెలిపారు. గతంలో కల్తీ మద్యం కారణంగా పలువురు మృతి చెందిన ఘటనలు ఉన్నప్పటికీ ఇప్పటికీ నిర్లక్ష్యం కొన సాగడం సరికాదని అన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రశాంత జీవనం తమకు ముఖ్యమని, బెల్ట్ షాప్‌ల వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు, ఎస్సై కృష్ణయ్య, ఎక్సైజ్ సిబ్బంది, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు, కాలనీ వాసులు సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్నందుకు ాజ చైర్మన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ వేడుకలు

**హైదరాబాద్:** మంగళవారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్‌గౌడ్ జాతీయ జెండాను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఎన్‌టిఆర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.పొలిట్‌బ్యూరో సభ్యులు, అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. కొంతమంది మేమే తెలంగాణ తీసుకొచ్చామని మాట్లాడుతున్నారు.ఆరు దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితి (టిపిఎస్) ద్వారా 1969 లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు ప్రజలు ప్రాణాలను అర్పించారు. టిపిఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆనాడు తొలి ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులందరికీ జోహార్లు అర్పిస్తున్నాం. మళ్లీ 2001లో ప్రారంభమైన ఉద్యమం మొదట యూనివర్సిటీలలో ప్రారంభమైంది. ముఖ్యంగా యువత, మహిళలు ఉద్యమంలో ముందుకు వచ్చిన తరువాతనే రాజకీయ పార్టీలు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ 2008లోనే పొలిట్‌బ్యూరోలో తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా చంద్రబాబు కేంద్రానికి మొట్టమొదటిసారిగా లేఖను పంపించడం జరిగింది. సకల జనుల సమ్మెలో తెలుగుదేశం పార్టీతోపాటు అందరూ పాల్గొనడం జరిగింది. పన్నెండు వందల మంది బడుగు, బలహీనవర్గాల బిడ్డలు ప్రాణాలను త్యాగం చేశారు. ఇవన్నీ జరిగిన తరువాతనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది. తెలుగుదేశం పార్టీ ప్రారంభించకముందు దొరల ఇంటి ముందు బడుగు, బలహీనవర్గాలు చెప్పులు వేసుకునివెళ్లే పరిస్థితులు ఉండేవికావు. న్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి పటేల్‘పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలబడటం వల్లనే ఇప్పుడు బడుగు, బలహీనవర్గాలకు

# రాష్ట్రం 'పంట' పండాలి

-మొదటిపేజీ తరువాయి
ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆదరాభిమానాలు చూపడం మాకు ఎనలేని శక్తిని ఇచ్చింది. మేం పాలకులుగా కాకుండా సేవకులుగా బాధ్యత నిర్వర్తిస్తున్నాం. క్యూర్ ఏరియాలో ప్రభుత్వ భూములు, చెరువుల్లో కబ్జాలను తొలగించడం ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా భూములను హైడ్రా స్వాదీనం చేసుకుంది. మెట్రో రైలు కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చాం. ఫేజ్--1 కింద మూసీ ప్రక్షాళన ప్రారంభించాం. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు ప్రారంభిస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రూ.లక్ష కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే రూ.60 వేల కోట్ల రుణాలను పంపిణీ చేశాం. రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. కొత్తగా ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు 8 వేల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం..'అని ముఖ్యమంత్రి తెలిపారు.

**మహారాష్ట్ర సీఎంకు ఏడాదిగా లేఖలు..**

'జలయజ్ఞం ప్రాజెక్టులు, 2014--15 తర్వాత చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పునరుద్ధరణ మొదలు పెట్టాం. ప్రాణహిత -- చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించడానికి మహారాష్ట్ర సమ్మతి కోరేందుకు ఆ రాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ కోసం గతేడాదిగా లేఖలు రాస్తున్నా. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజనీరింగ్ శాఖలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అటవీ, విద్యా శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వస్తుంది. నోటిఫికేషన్ల జారీ నిరంతరం జరుగుతుంది.

**విద్యా రంగంలో సంస్కరణలు**

సర్కారీ విద్యలో సంస్కరణలతో కేంద్రం విడుదల చేసిన ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందింది. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు 65 ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా పునర్ వ్యవస్థీకరించాం.



స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా, 838 మంది మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏఐజీ హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందారు. ఈ ఏడాది మరో 2,769 బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య ప్రవేశపెట్టబోతున్నాం. ఈ ఏడాది అన్ని ప్రభుత్వ బడులు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టడడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరిస్తున్నాం..'అని రేవంత్ వెల్లడించారు.

**గ్రేహౌండ్స్‌కు గ్యాలెంటరీ అవార్డులు**

విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్యాలెంటరీ అవార్డులు ప్రదానం చేశారు. విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకూ పురస్కారాలు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో గ్రేహౌండ్స్ విభాగం ఆర్ఐ టి.మహేశ్, ఎస్ఐ షేక్ నాగుల్ మీరా, హెచ్‌సీ కె.ఆదినారాయణ, ఏఆర్ఎస్ఐ కె.అశోక్, పీసీలు ఆర్.సునీల్‌కుమార్, ఎం.కళ్యాణ్‌కుమార్, జి.శ్రీధర్, సీహెచ్ రవీంద్రబాబు, రాథోడ్ రమేశ్, కె.సందీప్‌కుమార్, ఎం.కార్తీక్, వి.మధు, సీహెచ్ సంపత్, ఎస్ఐబీ ఏఆర్ఎస్ టి.మహేందర్ రావు, ఇంటిలిజెన్స్ హెచ్‌సీ బి.శివకుమార్, పంజాగుట్ట ట్రాఫిక్ పీసీ బండికింది శ్రవణ్‌కుమార్ ఉన్నారు. 2018 మార్చి 2న ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లోని పూజారి కాంకేర్‌లో నక్సల్స్‌తో జరిగిన ఎదురుకాల్పుల్లో అమరుడైన బి.సుశీల్‌కుమార్ తరపున అతడి సతీమణి బి.సుష్మకుగ్యాలెంటరీ పురస్కారాన్ని సీఎం అందజేశారు. కాగా కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్, సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గోవర్ధన్, మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, హనుమకొండలోని గట్ల నార్సింగాపూర్ మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా మణికొండ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.నిరంజన్ ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

**సీఎం ప్రసంగానికి ఎండ దెబ్బ!**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద సీఎం నివాళులు అర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అయితే కొద్దిసేపటి తర్వాత ఎండ తీవ్రతను ప్రస్తావించిన సీఎం.. తన ప్రసంగాన్ని పూర్తిగా చదవకుండా ముగిస్తున్నట్టు ప్రకటించారు. రాతపూర్వకంగా ఇచి?చన పూర్తి ప్రసంగాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మీడియాకు సూచించారు.

**13 నెలల్లోనే 1.2 లక్షల ఇళ్లు**

'రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని గతేడాది ఫిబ్రవరిలో ప్రారంభించి 13 నెలల్లోనే లక్షా 20 వేల ఇళ్లను పూర్తి చేశాం. సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇళ్లూ పూర్తి చేస్తాం. రెండో విడతగా క్యూర్ పరిధిలో లక్ష, మిగిలిన ప్రాంతాల్లో 2.5 లక్షలు కలిపి మొత్తం 3.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లనూ రెండో విడతలో పూర్తి చేయాలని నిర్ణయించాం. 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి 3.38 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. స్కిల్డ్ వర్కర్లకు 25.9 శాతం, అన్ స్కిల్డ్ వర్కర్లకు 34.95 శాతం కనీస వేతనాలు పెంచాం. తెలంగాణ పోరాట యోధులను గుర్తించడానికి కమిటీని నియమించాం. త్వరలో ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు చేయనున్నాం. రాష్ట్రాన్ని 2034 నాటికి ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ -- 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించాం. మీ అందరి సహకారం, ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఈ ఆర్థికాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..'అని సీఎం పిలుపునిచ్చారు.

# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు

ఆంధ్రలో తనను తిరగనివ్వం అంటే వారాహికి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు ఎన్నోసార్లు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని తమ నాయకులు చాలాసార్లు అడిగారని గుర్తు చేశారు. ఆంధ్రలోనే అధికారం కోరుకోని వాడిని, తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతానని ప్రశ్నించారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపై ప్రేమ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు**

తెలంగాణ ప్రజలకు ఆంధ్రపై విద్వేషం లేదని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదని, హైదరాబాద్‌లో ఎలా అడుగుపెడతావని, ఇక్కడ మీకేం పని అని అడుగుతున్నారని తెలిపారు. తనను అడిగేందుకు మీరు ఎవరు? ప్రశ్నించారు. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ అని నిలదీశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో కంటే ఆంధ్రలోనే బెదిరింపులు ఎక్కువని గుర్తు చేశారు. తెలంగాణ అద్భుతంగా ఉండాలని కోరుకునే వాడినని, తన ఇంటి అడ్రస్ అందరికీ తెలియాలనే ప్రెస్‌మీట్ ఇక్కడ పెట్టానని పేర్కొన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే తాను భయపడాలా అని నిలదీశారు.

**ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా?**

తాను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదని, తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, ఎన్నోసార్లు తగ్గి ఉన్నానని గుర్తు చేశారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని అన్నారు. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని గుర్తు చేశారు. తనకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పానని, ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి తనని తిట్టారని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా అని నిలదీశారు.

**ఉరితీసినా తప్పులేదు**

ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిందని , తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని పవన్ గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని అన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరు, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు.

**ఆ భూమి మీరే తీసుకోండి**

దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్నారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజలను పంపిస్తే మన పరిస్థితి ఏంటి? ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వస్తున్నాయని, సీఎంకు చెబుతున్నా తాను కబ్జా చేసినట్లు తేలితే మీరే తీసుకోండని సూచించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే 2 రోజుల్లో కొనిచ్చానని అన్నారు. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు? ప్రశ్నించారు. తనకు ఎంత నిబద్ధత లేకపోతే కొండగట్టుకు రూ.30 కోట్లు ఇప్పిస్తా, తనకు ఎంత నిబద్ధత లేకపోతే వరదల సమయంలో రూ.కోటి విరాళం ఇస్తానని పేర్కొన్నారు. మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది : వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయని పవన్ నిలదీశారు. తనపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైందని గుర్తు చేశారు. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదని స్పష్టం చేశారు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారని, తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారని అన్నారు. కాంట్రాక్టర్లు రెండు ప్రాంతాల్లో బాగానే ఉన్నారు : కేసీఆర్ ఏపీలో బీఆర్ఎస్ శాఖ పెట్టినప్పుడు స్వాగతించామని, జనసేన మాజీ నాయకులను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానని గుర్తు చేశారు. కేవలం 2 వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా?, విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారని, తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కూడా బాగానే ఉన్నారని పేర్కొన్నారు.

"వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయి. నాపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారు. తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారు"

తెలంగాణలో జనసేన ఉంటుంది – మేం పోటీచేసి తీరుతాం తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విభజించిన తీరు తప్పని చెప్పా**

తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు"

**ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం**

రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు. ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్థాన్, పాలస్తీనా అనుకున్నారా? అని ప్రశ్నించారు. సీపీఎం, ఎంఐఎం తెలంగాణను వ్యతిరేకించాయని, తెలంగాణ ఏర్పాటును సీపీఎం, ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు.

## ఇంకా ఎన్నో...?

-మొదటిపేజీ తరువాయి
ఇబ్బందులు తప్పవని, భూమి విలువ కంటే పదుల రెట్లు ఎక్కువగా.. లేదంటే తక్కువగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి వస్తుందని, తద్వారా ప్రభుత్వ ఖజానాపై కూడా భారం పడే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది. అయితే, ఈ తప్పొప్పుల గుర్తింపు ఇప్పుడు సాధ్యమయ్యే పని కాదని, రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రమే ఈ సమస్య తెలుస్తుందని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తప్పు జరిగిన విషయం వెల్లడైన దాన్ని బట్టి మాన్యువల్‌గా విలువను నిర్ధారించి ఫీజు కట్టించుకునేందుకు కూడా వీలుపడదని, ఇలాంటి తప్పులు సరిచేయకుండా సవరించిన విలువలు అమల్లోకి రావడం చాలా ప్రమాదమని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులే చెబుతుండటం గమనార్హం.

**అమల్లోకి ఎప్పుడు?**

వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సవరించిన విలువలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనే దానిపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పనివేళలను ఈనెల 3 వరకే ప్రకటించారు కాబట్టి 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని, శనివారం అమల్లోకి వస్తే తప్పొప్పులు సరిచేసుకునేందుకు, సర్వర్లు చెక్ చేసుకునేందుకు ఆదివారం సమయం దొరుకుతుంది కాబట్టి 6వ తేదీ నుంచి, లేదంటే 8వ తేదీ సోమవారం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మొత్తంమీద ఈనెల 10 లోపు సవరించిన విలువలు అమల్లోకి వస్తాయని తెలుస్తోంది.

## మహిళా శక్తి సూపర్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి


డీమార్ట్ తరహాలోనే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సూపర్ బజార్లను ఏర్పాటు చేయనుంది. అలాగే లాజిస్టిక్స్ హాబ్, ఆధునిక రైస్ మిల్లలను ఏర్పాటు చేయించేందుకు సిద్ధమవుతోంది. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.

మహిళా శక్తి సూపర్ బజార్ల పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయించనున్నారు. అన్ని జిల్లాల్లో ఒకేసారి కాకుండా విడతల వారీగా వీటిని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. తొలి విడతలో ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున నెలకొల్పనున్నారు. డీమార్ట్ తరహాలోనే ఈ సూపర్ బజార్లలో అన్నీ నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. అలాగే ఇంట్లోకి అవసరమయ్యే పరికరాలు, వివిధ వస్తువులను తక్కువ ధరకే అందుబాటులో ఉంచనున్నారు. ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళా సంఘాలను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి అధికారులకు సెర్ప్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతోంది. వ్యాపారం మొదలుపెట్టాలనుకునే మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తోంది.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్




-మొదటిపేజీ తరువాయి
చేసుకోవచ్చని తెలిపింది. ఈ 222 మల్టీ జోన్ పోస్టులకు అక్టోబరులో పరీక్ష ఉండే అవకాశం ఉందని వివరించింది.

రోడ్లు భవనాల శాఖలోనే ఎలక్ట్రికల్ విభాగంలో 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు రెండో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రస్థాయి కేడర్‌లోని ఈ 49 పోస్టులకు ఈనెల 8 నుంచి వచ్చే నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

**అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులు**

కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు మూడో నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రస్థాయి కేడర్‌కు చెందిన ఈ 19 పోస్టులకు ఈనెల 10వ తేదీ నుంచి వచ్చేనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. వీటి పరీక్షలు అక్టోబరులో జరిగే అవకాశముందని తెలిపింది. 2026 జులై 1 నాటికి 18 నుంచి 44 ఏళ్ల వయసువారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్‌సీ నోటిఫికేషన్లలో పేర్కొంది.

**ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు**

ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సోమవారం టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని అన్నారు. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం వెల్లడించారు.

**పరీక్ష ముగిసిన వెంటనే మార్కులు తెలిసేలా**

పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా చూస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ పేర్కొన్నారు. పరీక్షను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.? భవిష్యత్?లో పరీక్షలను ఓఎంఆర్? విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఆ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందని వివరించారు.

**సింగిల్ ఫేజ్ పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ**

గతంలో పీఎస్సీ పరీక్ష రాస్తే 1 నుంచి 3 సంవత్సరాల సమయం పట్టిన సందర్భాలూ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను విశ్లేషించి సింగిల్? ఫేజ్? పరీక్షలు నిర్వహించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పరీక్ష ప్రక్రియ పూర్తయ్యే సరికి 3 నుంచి 6 నెలల సమయం మాత్రమే అవుతుందన్నారు. దీనిని మెరుగ్గా అమలు పరిచేందుకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ( సీబీటీ ) ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.


**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి అభ్యర్థులకు చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం వీలుకాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు.

## ఎట్టకేలకు తీరిన నిరీక్షణ.. హైదరాబాద్‌కు ఐమాక్స్!




హైదరాబాద్ సినిమా ప్రేమికుల దశాబ్ద కాలపు నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడబోతుంది. భాగ్యనగరానికి ఐమాక్స్ (×మీూ౹) ఫార్మాట్ అధికారికంగా తిరిగి వస్తున్నట్లు ఐమాక్స్ కార్పొరేషన్ మరియు ప్రముఖ సినిమా చైన్ ఏషియన్ సినిమాస్(ూంఱఌఅ జఱఅవఎఛం) సంయుక్తంగా ప్రకటించాయి. గతంలో ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ ఫార్మాట్ నిలిచిపోయిన తర్వాత, సుమారు 11 ఏళ్లుగా హైదరాబాద్ ప్రేక్షకులు సరైన ఐమాక్స్ స్క్రీన్ కోసం ఎదురుచూస్తున్నారు. +వశీస్త్రతీఝజూష్త్రఱఎ =వటవతీవఅఎవ అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం, సూపర్ స్టార్ మహేష్ బాబు, దగ్గుబాటి ఫ్యామిలీ, ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్ భాగస్వామ్యంతో కూడిన ఏఎంబీ సినిమాస్ (ూవీదీ జఱఅవఎఛం) బ్రాండ్ కింద భారతదేశంలో మూడు సరికొత్త ఐమాక్స్ విత్ లేజర్ (×మీూ౹ ఒఱ్ష్త్ర ళ్ఱంవతీ) స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో రెండు స్క్రీన్లు హైదరాబాద్‌లోనే అందుబాటులోకి రానున్నాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని చారిత్రాత్మక సుదర్శన్ 70వీవీ థియేటర్ స్థానంలో నిర్మితమవుతున్న 'ఏఎంబీ క్లాసిక్' (ూవీదీ జశ్రీఝంంఱఎ) లో నగరంలోనే మొదటి సరికొత్త ఐమాక్స్ స్క్రీన్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ స్క్రీన్ 2026 చివరి నాటికి ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. మిగిలిన రెండు లోకేషన్లను 2028 నాటికి పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. 4ఖ విజువల్స్, అత్యాధునిక ప్రొజెక్షన్ టెక్నాలజీ, అద్భుతమైన సౌండ్ సిస్టమ్‌తో అత్యంత లీనమయ్యే అనుభూతిని అందించేలా ఈ లేజర్ స్క్రీన్లను డిజైన్ చేస్తున్నారు. ముఖ్యంగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' విడుదలకు ముందే ఈ ఐమాక్స్ థియేటర్ అందుబాటులోకి రానుండటంతో టాలీవుడ్ సినీ వర్గాల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ ప్రేక్షకుల సినిమా పిచ్చినే నమ్ముకుని సరికొత్త టెక్నాలజీతో వస్తున్న ఈ సరికొత్త థియేటర్ మళ్లీ పాత ఐమాక్స్ లీనమయ్యే మ్యాజిక్‌ను రీక్రియేట్ చేయబోతోందని ఏషియన్ సినిమాస్ అధినేతలు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ సంతోషం వ్యక్తం చేశారు.




## బాలీవుడ్ క్రేజీ లవ్ ట్రయాంగిల్..
## ఆకట్టుకుంటున్న రష్మిక, షాహిద్ కపూర్ 'కాక్‌టెయిల్ 2' ట్రైలర్!


బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో రాబోతున్న చిత్రం కాక్‌టెయిల్ 2. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె, డయానా పెంటీ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తోంది. హోమి అదజానియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, ఇటలీలోని అందమైన లోకేషన్ల నేపథ్యంలో స్నేహం, ప్రేమతో కూడిన ఒక కాంప్లికేటెడ్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రష్మిక -- షాహిద్ ప్రేమికుల కనిపిస్తుండగా కృతి సనన్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. అయితే స్నేహంతో మొదలైన వీరి ప్రయాణం ఎలాంటి కాంప్లికేటెడ్ లవ్ ట్రయాంగిల్‌గా మారుతుంది అనేది సినిమా కథ. ఈ ట్రైలర్‌లో ఫస్ట్ పార్ట్‌లోని సూపర్ హిట్ సాంగ్ తుమ్ హీ హో బంధు రీమిక్స్ వెర్షన్ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దినేష్ విజన్, లవ్ రంజన్, ప్రమిత ఆర్ విజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు.

## సింగర్ సునీత తనయుడి ప్రేమ కథలో 'కొత్త మలుపు'.. టీజర్ రిలీజ్



ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి అర్థ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. గాయని సునీత మాట్లాడుతూ, 'ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిలవడం గర్వకారణం" అన్నారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ..'ఈ చిత్రానికి మంచి కథ అందించిన దర్శకుడికి కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ వంటి సంస్థ మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. మా అమ్మ సునీతతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ధన్యవాదాలు'అన్నారు. హీరోయిన్ భైరవి అర్థ్యా మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో 'కొత్త మలుపు' చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రేమ, సస్పెన్స్, హాస్యం కలగలిపిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ఆకాష్‌తో నా జోడీ, బావ--మరదళ్ల పాత్రలు ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి' అని చెప్పారు.

# 'పెద్ది' బుకింగ్స్‌లో సునామీ..
## విడుదలకు ముందే రికార్డుల వేటలో రామ్ చరణ్ సినిమా!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా విజయవాడలో నిర్వహించిన 'పెద్ది' ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనవిజయంగా నిలిచింది. భారీ సంఖ్యలో అభిమానులు హాజరై చిత్రబృందానికి తమ మద్దతు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా మూడు రోజులు ఉండగానే టికెట్ బుకింగ్స్‌లో 'పెద్ది' దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమవగా, అన్ని ప్రధాన కేంద్రాల్లో టిక్కెట్లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. తెలంగాణలో పూర్తి స్థాయి బుకింగ్స్ ఇంకా ప్రారంభం కాకపోయినా ప్రేక్షకుల్లో ఆసక్తి మాత్రం తారాస్థాయికి చేరుకుంది. గత 24 గంటల్లోనే ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో దాదాపు 70 వేల టిక్కెట్లు అమ్ముడవడం విశేషం. గంటకు సగటున వెయ్యికి పైగా టిక్కెట్లు విక్రయమవుతూ, ఆ ప్లాట్‌ఫామ్ ట్రెండింగ్ జాబితాలో 'పెద్ది' అగ్రస్థానంలో కొనసాగుతోంది. బుకింగ్స్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఈ సంఖ్యలు మరింత వేగంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా 'పెద్ది'పై మంచి బజ్ నెలకొంది. నార్త్ ఇండియా, కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా సినిమా పట్ల ఆసక్తి పెరుగుతోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోల కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ నేపథ్యాన్ని మేళవిస్తూ రూపొందిన ఈ సినిమా సాధారణ కమర్షియల్ చిత్రాలకు భిన్నంగా ఉండబోతుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అలాగే కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్న 'పెద్ది'పై ట్రేడ్ వర్గాలు భారీ అంచనాలు పెట్టుకున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే తొలి రోజు నుంచే భారీ ఓపెనింగ్స్ నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## అబద్ధపు ప్రచారాలు చేయలేను..
## 'ఫేక్ కలెక్షన్స్' పోస్టర్లపై యాక్షన్ కింగ్ అర్జున్ సంచలన వ్యాఖ్యలు

తన స్వీయ దర్శకత్వంలో, స్వంత నిర్మాణ సంస్థ శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా నిర్మించిన తాజా చిత్రం 'సీతా పయనం'. ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలై మోస్తారు కలెక్షన్లను రాబట్టింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని అర్జున్ సర్జా తాజాగా పంచుకున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్ బాధ్యతను చూసుకునే ఒక మార్కెటింగ్ ఏజెన్సీ, కేవలం 4 రోజుల్లోనే ఈ చిత్రం రూ. 4 కోట్లు వసూలు చేసినట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేద్దామని అర్జున్‌కు ప్రతిపాదించింది. దీనిపై స్పందించిన అర్జున్ ఆ మార్కెటింగ్ ఏజెన్సీ ప్రతిపాదనను తీవ్రంగా తిరస్కరిస్తూ, తనకు అంత డబ్బు అసలు రాలేదని, అలాంటప్పుడు అబద్ధపు వసూళ్లతో కూడిన ఫేక్ పోస్టర్లను ఎలా వేస్తామని వారిపై మండిపడినట్లు మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం సినిమాల్లో కలెక్షన్ల కోసమని ఫేక్ నంబర్లతో పోస్టర్లు వేయడం సర్వసాధారణంగా మారిన తరుణంలో, అర్జున్ నిజాయితీగా ఉంటూ అటువంటి తప్పుడు ప్రచారాలను తిరస్కరించడం విశేషమని నెటిజన్లు అతడిని ప్రశంసిస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223